# సింగిల్ పేజీ కథలు

ఇంటిపని, వంటపనితో ఎప్పుడూ బిజీగా వుండే వాసవికి ఒక్కసారిగా ఏదైనా జ్వరం, బబు వచ్చిందంటే ఇంట్లో పని తెమలదు. ఎదిరి పని చెప్పే ధైర్యం లేకో, చెప్పి చేయించుకోవ చేత కాకో వాసవికి పనిభారం ఎక్కువవుతోంది వాళ్ళ అత్తగారు చుట్టుప్రక్కల వాళ్ళతో బుర్లు చెబుతూ బిజీగా వుంటుంది. కానీ డలికి పూచిక పుల్ల సహాయం చెయ్యదు.

ఆ రోజు ప్రొద్దున్నే కార్తీక పౌర్ణమి కా ంతో తలస్నానాలు, తులసి పూజలతో వాత రణం చాలా హడావిడిగా వుంది. ఆ సందడిల్ వాసవి గబ గబా తలస్నానం చేసి యింట్లోకి వస్తూ, సిమెంటు నేల మీద అడుగేస్తూ జారిపడింది. కాలు విరిగిందేమో అన్నంత నొప్పిగా వున్నా, భరిస్తూ భర్తను కేకేసింది. భర్త, పిల్లలు, అత్తా, మామ అందరూ చుట్టూ చేరారు. వాసవి కూతురు దగ్గరగా వచ్చి ''ఏమైందమ్మా'' అని ఆర్ద్రంగా అడిగింది. భర్త అలాగే అడిగాడు.

''నెమ్మదిగా నడిస్తే ఏమవుతుందో, ప్రపంచంలో ఎవ్వరూ పనులు చేసుకోవడం లేదా! అంత తొందర దేనికి'' అంటూ అత్త సాగదీసింది. కాలునొప్పి వలన ఎవరేమన్నారో వినే స్థితిలో లేదు వాసవి. భర్త నెమ్మదిగా ఇంట్లోకి నడిపించుకుంటూ తీసికెళ్ళాడు. చుట్టూ రెండిళ్ళ వాళ్ళు అయ్యో కాలు విరిగిందేమో! ఎక్స్‌రే తీయించాలి. బెణికిందేమో అంటూ మొదలుపెట్టారు. అత్తగారు వాళ్ళతో చేరి ఎవరెవరికి ఎప్పుడెప్పుడు ఎలా కాళ్ళూ, చేతులూ వి యో చెప్పడం, వాళ్ళు చెప్పేది వినడంలో లీ ంది. పూజచేయాలనే ఆతృతకు నొప్పి తోడై కుగా మారుతోంది. ''ఇప్పుడు నువ్వు ఏ పనీ యకు ఆటో తీసుకొస్తాను. హాస్పిటల్‌కి వెళ్దాం అని చెప్పి బయటకు వెళ్ళాడు భర్త.


''ఒరేయ్ బాబూ నాన్నగారు టిఫిన్ చేయకుండా ఉండలేరు. బయటనుంచి తీ కురా బాబూ'' అని పురమాయించి మళ్ళీ క ర్లలో మునిగింది అత్తగారు.

ఆరేళ్ళ టింకూ, పదేళ్ళ చిన్ని తల్లివంక దీనంగా చూస్తూ పుస్తకాలు పట్టుకొని ఓ మూల ఒదిగిపోయారు.

''నానమ్మా నాకు ఆకలేస్తోంది'' అన్నాడు టింకూ దగ్గరగా వెళ్ళి.

## తనదాకా వస్తే...

''ఉండరా నాకూ వేస్తోంది. ఏం చేద్దాం? పండగ పూటా పంచభక్ష్య పరమాన్నాలు లేకపోగా టిఫిన్‌కూడా గతి లేదు'' అని ఎదిరింటికెళ్ళింది పూలకోసం.



వాసవికి కోపం రావడం లేదు, బాధగానూ లేదు. అత్తగారు టిఫిన్ చేసి పెడుతుందన్న ఆశ ఏ కోశానా లేదు. ఉప్మా చెయ్యాలనే ఆలోచన రాగానే గోడ పట్టుకొని నడవాలని ప్రయత్నించి మళ్ళీ బెడ్ మీద కూలబడిపోయింది. చిన్ని తల్లి దగ్గరకు వచ్చి ''మమ్మీ నువ్వు లేవకు. మమ్మీ నీకు నొప్పి ఎక్కువవుతుంది'' అని వంటింట్లో కెళ్ళి బిస్కట్లు తెచ్చి తమ్ముడికిచ్చి తాను తిన్నది.

ఆటోలో హాస్పిటల్‌కెళ్ళి తిరిగి వచ్చేసరికి అత్తగారు వంట చేస్తూ కనిపించింది. అన్నం పప్పు వేస్తున్నట్టుంది. డాక్టరేమన్నాడు అని అడిగింది.

వారం రోజుల వరకు కాలు కదపకూడదని, మందులిచ్చాడని చెప్పాడు వాసవి భర్త.

అత్తగారు వంట మొదలు పెట్టినందుకు తృప్తిగా చూస్తూ బెడ్‌మీద పడుకుంది వాసవి. కొంచెంసేపటికి ప్రక్కింటి వైష్ణవి వచ్చి ''వంట చేసి పిల్లలకి, మీ మామగారికి తొందరగా పెట్టమని మీ అత్తగారికి నేనే చెప్పాను. అక్కడికీ ఆవిడ 'ఆ ఏమంత పెద్ద నొప్పుండదు లేమ్మా డాక్టర్ ఏదో యింజక్షన్ చెయ్యగానే తగ్గిపోతుంది. మా కోడలు వచ్చాక క్షణాల్లో వంట చేస్తుంది' అంటూ తప్పించుకోబోయింది. కానీ నేను ఒకవేళ అలాగైతే సాయంత్రం నుంచి మీ కోడలేగా వండేది ఈ ఒక్క పూట మీరు వండండమ్మా అని దాదాపు బతిమాలాను'' అని చెప్పి వెళ్ళిపోయింది.

వైష్ణవి గవర్నమెంటు ఉద్యోగం చేస్తోంది. వాళ్ళత్తగారు, వైష్ణవి ఇద్దరూ కల్సి పని చేసుకుంటారు. అసలు వైష్ణవికి ఎలా చెప్పి పని చేయించుకోవాలో బాగా తెలుసు అనుకుంది వాసవి. వారం రోజులు వరుసగా వాసవి వాళ్ళత్తగారు వంట పని, ఇంటి పనితో సతమతమైపోతోంది. అలవాటు తప్పిన పనికావడంతో దాదాపు జ్వరం వచ్చినంత పనైంది.

వారం గడిచాకా, మధ్యాహ్నం వరకూ పనిచేసి అలిసి నిద్రపోయిన అత్తగారికి నాలుగు గంటలకు నెమ్మదిగా నడుస్తూ వెళ్ళి కాఫీ అందించింది వాసవి. ప్రేమ నిండిన చూపులతో కాఫీ అందుకుంది అత్తగారు. చిన్నగా నవ్వింది వాసవి. రాత్రి వంటలో సాయం చేసింది వాసవి వాళ్ళత్తగారికి. కాస్త సాయం అందటంతో ఊపిరి పీల్చుకొంది అత్తగారు.

మర్నాడు ప్రొద్దున్నే లేచి పనిలో పాలుపంచుకుంటున్న అత్తగారిని ఆశ్చర్యంగా చూసింది వాసవి. ఆవిడ నెమ్మదిగా ''ఒక్కళ్ళూ పని చేసుకుంటే కాస్త తొందర, కంగారూ, తర్వాత అలసట. కానీ యిద్దరూ కలిసిమెలిసి చేసుకుంటే ఎవరికీ బాధ వుండదు. అందరితో కబుర్లు చెప్పడంకన్నా ఆనందంగా ఆడుతూ పాడుతూ మనింటి పని మనం చేసుకుంటే అందరం ఆనందంగా వుంటాం'' అంది. ఇంకా ఆశ్చర్యంలోంచి తేరుకోలేదు వాసవి.

**-శ్రీవాణి (భీమారం)**